దృశ్య, శ్రవణ కేంద్రాలుగా రైతు వేదికలు

- జిల్లాలో 55 రైతు వేదికలకుగాను నాలుగింటిలో ప్రారంభం
- రైతుల కోసం ముందు చూపుతో నిర్మించిన కేసీఆర్

మంచిర్యాల అర్బన్, మార్చి 6 : సాగులో రైతులకు మెలకువలు, సలహాలు, సూచనలు ఇచ్చి వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం క్లస్టర్ల వారీగా రైతు వేదికలను నిర్మించింది. వాటిలో దృశ్య కేంద్రా(వీసీ)లుగా, శ్రవణ కేంద్రా(ఏసీ)లుగా మార్చి రైతులకు ఇక ముందు శిక్షణ కార్యక్రమాలు నిపుణులు, అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలతో పంటల సాగు, సస్యరక్షణ చర్యలు, తెగుళ్ల నివారణ, చర్యలు నేరుగా రైతులకు తెలియజేయడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు రైతులకు తెలియజేసేందుకు అనువుగా తయారు చేయగా బుధవారం జిల్లాలో ప్రారంభించారు.

రైతుల కోసం ముందు చూపుతో నిర్మించిన కేసీఆర్..

రైతులకు సరైన పరిజ్ఞానం లేక వ్యాపారులు సూచించినవి పాటిస్తూ చాలా మంది నష్టపోయే వారు. మండల కేంద్రాల్లో ఉండే వ్యవసాయాధికారులను కలిసేందుకు వెళ్లడం కూడా వారికి కష్టంగా ఉండేది. దీన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్‌లో రైతులు నష్టపోవద్దని, ఒక్కచోట చేరి పంటల గురించి మాట్లాడుకోవడానికి, అధికారుల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని నష్టపోకుండా వ్యవసాయం చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం ముందు చూపుతో జిల్లాలోని ఒక్కో క్లస్టర్‌కి ఒక రైతు వేదికను నిర్మించారు. వీటిలో ఏఈవో తప్పని సరిగా ఉండేలా చర్యలు చేపట్టింది. 125 కుర్చీలు, రెండు టేబుళ్లు, 8 పెద్ద కుర్చీలు,మైక్‌సెట్ ఏర్పాటు చేశారు.

బెల్లంపల్లి రూరల్ : కన్నాలలో పాల్గొన్న కలెక్టర్ బదావత్ సంతోష్

లక్షెట్టిపేట : వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు

డివిజన్‌కు ఒక రైతు వేదికగా...

వీసీ, ఏసీ కేంద్రాలుగా ఏర్పాటు చేయడానికి పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలోని నాలుగు డివిజన్‌లలో ఒక్కో రైతు వేదికను ఎంపిక చేశారు. మంచిర్యాల డివిజన్‌లోని లక్షెట్టిపేట మండల కేంద్ర రైతు వేదికలో, బెల్లంపల్లి డివిజన్‌లోని బెల్లంపల్లి మండలంలోని కన్నాల రైతు వేదికలో, చెన్నూర్ డివిజన్‌లోని చెన్నూర్ మండలం కిష్టంపేట రైతు వేదికలో, భీమిని డివిజన్‌లోని భీమిని మండల కేంద్రంలోని రైతు వేదికల్లో వీసీ యూనిట్‌లను ప్రారంభించారు. వీటి ద్వారా రైతులకు వ్యవసాయ, ఉద్యాన, పట్టు, మల్బరీ, మత్స్య, పశుసంవర్ధక, విద్యుత్, నీటి పారుదల శాఖలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ పథకాలు, సమాచారం ప్రతి మంగళ వారం, శుక్ర వారం అందించనున్నారు.

పాల్గొన్న కలెక్టర్, డీఏవో, ఏడీఏలు...

మంచిర్యాల అర్బన్ /లక్షెట్టిపేట/ చెన్నూర్ రూరల్/బెల్లంపల్లిరూరల్ : రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానం చేసే రైతు నేస్తం కార్యక్రమాన్ని బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుల చేతుల మీదుగా ప్రారంభించగా జిల్లాలోని 4 రైతు వేదికల్లో జిల్లా అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు. బెల్లంపల్లి మండలంలోని కన్నాల రైతు వేదికలో కలెక్టర్ బదావత్ సంతోష్, ఏడీఏ సురేఖ, ఏవో వందన పాల్గొనగా, లక్షెట్టిపేట రైతు వేదికలో ఏడీఏ కల్పన, ఏవో ప్రభాకర్ రెడ్డి, భీమిని రైతు వేదికలో ఏడీఏ సయ్యద్ ఇంతియాజ్ అహ్మద్, ఏవో విజయ్ కుమార్, కిష్టంపేట రైతువేదికలో ఏడీఏ రాజేశం, ఏవో మార్క్ గ్లాడ్సన్‌తో పాటు రైతు సంఘాల నాయకులు, రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చెన్నూర్ రూరల్ : కిష్టంపేట రైతువేదికలో..

ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి : బీఆర్ఎస్

మంచిర్యాలలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంచిర్యాల అర్బన్, మార్చి 6 : బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్)ను ఉచితంగా అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని భారత రాష్ట్రీయ సమితి(బీఆర్ఎస్) నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఆదేశాల ప్రకారం మంచిర్యాలలోని ఆర్ అండ్ బీ చౌరస్తా వద్ద బుధ వారం బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎల్ఆర్ఎస్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధివిధానాలను నిరసించారు. ఫ్రీ ఇస్తామని చెప్పి ఇప్పుడు పేదల నుంచి డబ్బులు వసూలు చేయాలని చూడడం విడ్డూరమని, కాంగ్రెస్ పార్టీ 420 పార్టీ అని, ఆ పార్టీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి వంద శాతం అమలు చేసే అవకాశం లేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉన్నారని, కాంగ్రెస్ రాగానే అటు నీరు, ఇటు కరెంటు, ఎరువులు అందించలేని దుస్థితికి చేరిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, కౌన్సిలర్లు, నాయకులు అంకం నరేశ్, మల్లేశ్, కుమార్, జాఫర్, బింగి ప్రవీణ్, పడాల రవి, హాజీపూర్ మండల అధ్యక్షుడు మొగిలి శ్రీనివాస్, సాగె వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్ రూరల్, మార్చి 6: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెల్లలోనే ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ హామీకి మంగళం పాడి, రాష్ట్ర ప్రజలపైన రూ.2 వేల కోట్ల భారం మోపేలా ఎల్ఆర్ఎస్ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తూ కాసుల వేటను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెన్నూర్ మున్సిపల్ చైర్మన్ అర్చనా గిల్డా, చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపు అన్నారు. లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం గతంలో ఉచితంగా అందించాలని డిమాండ్ చేసి.. ఇప్పుడు కోట్ల రూపాయలు వసూలు చేసే పనిలో పడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ మల్లెల దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచులు సాధనబోయిన కృష్ణ, బుర్ర రాకేశ్ గౌడ్, నాయకులు రాంలాల్ గిల్డా, తుమ్మ రమేశ్, జెడల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్‌లు వందశాతం పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ బీ రాహుల్

ఉద్యోగులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్

సీసీసీ నస్పూర్, మార్చి 6: ట్రేడ్ లైసెన్స్‌లు వందశాతం పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బీ రాహుల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నస్పూర్ మున్సిపాలిటీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ చిట్యాల సతీశ్, చైర్మన్ సుర్మిళ్ల వేణులు అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి, పూష్పగుచ్ఛం అందజేశారు. కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ చాంబర్‌లో అధికారులు, సిబ్బందితో ఇంటిపన్ను వసూళ్లు, ట్రేడ్ లైసెన్స్‌లు, తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించి, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో సతీశ్, టీపీఎస్ సతీశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నమూనా ఎన్నికలు

దండేపల్లి, మార్చి5: దండేపల్లి మండలంలోని రెబ్బెన్‌పెల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మాక్ పోల్(నమూనా ఎన్నికలు)నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ, ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మంత్రి రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు 94.19 శాతం హాజరు

మంచిర్యాల అర్బన్, మార్చి 6 : జిల్లాలోని 25 పరీక్షా కేంద్రాల్లో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ మొద టి సంవత్సరం పరీక్షకు 94.19 శాతం విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో శైలజ తెలిపారు. మొత్తం 5,389 (జనరల్ 4,226, వొకేషనల్ 1,163) మంది విద్యార్థులకు గాను 5,076 (జనరల్ 4,011, వొకేషనల్ 1,065) మంది విద్యార్థులు పరీక్ష రాశారని, 313 (జనరల్ 215, వొకేషనల్ 98) మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీసీ నస్పూర్ : పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు

సీసీసీ నస్పూర్, మార్చి 6: నస్పూర్ మున్సిపాలిటీలోని 20వ వార్డు ప్రశాంత్‌నగర్‌లో రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను చైర్మన్ సుర్మిళ్ల వేణు ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు కృషితో నస్పూర్ మున్సిపాలిటీకి రూ.4 కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరైనట్లు చెప్పారు. మున్సిపల్ పరిధిలోని ఆయా వాడల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి సుధాకర్, సింగిల్‌విండో డైరెక్టర్ ధర్ని మధూకర్, నాయకులు తాళ్ల సంపత్‌రెడ్డి, ఒడ్నాల రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

జెండావెంకటాపూర్‌లో..

లక్షెట్టిపేట, మార్చి 6: మండలంలోని జెండావెంకటాపూర్‌లో సుమారు రూ.5. 25 లక్షల ఉపాధిహామీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ అన్నం మంగ బుధవారం భూమిపూజ చేశారు. పనులు నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఏఈ విక్రమ్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ గ్రామంలో..

కోటపల్లి, మార్చి 6 : కోటపల్లి మండలంలోని జనగామ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ గట్టు లక్ష్మణ్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు గరీబ్‌ఖాన్, మాజీ ఎంపీపీ దుర్గం వెంకటస్వామి, మాజీ సర్పంచ్ అల్లూరి చంద్రయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యంతో పోలీసులు

లక్షెట్టిపేట, మార్చి 6: లక్షెట్టిపేట పట్టణంలోని ఓ ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన సుమారు 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. గుర్రా ల కిషన్‌కు చెందిన షెడ్డులో రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ప్రసాద్ హెచ్చరించారు. ఈ తనిఖీలో టాస్క్‌ఫోర్స్ పీసీలు రాజు, రాకేశ్ ఉన్నారు.

బెల్లంపల్లి పట్టణంలో..

బెల్లంపల్లిరూరల్, మార్చి 6 : బెల్లంపల్లి పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అంబేద్కర్‌నగర్‌లో అవనిగంటి సాంబమూర్తి ఇంట్లో పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచారని అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. 12 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బియ్యాన్ని బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుళ్లు తిరుపతి, శ్రీను, శ్రీధర్ పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : డీటీడీవో

పోటీలను ప్రారంభిస్తున్న డీటీడీవో గంగారాం

మంచిర్యాల అర్బన్, మార్చి 6 : గిరిజన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని డీటీడీవో మడావి గం గారాం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సాయికుంట ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాల మైదానంలో క్రీడా పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశానికి జరిగిన ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడా పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. జి ల్లా స్థాయిలో 35 మంది బాలికలు, 25 మంది బాలురు హాజరయ్యారు. వీరికి తొమ్మిది విభాగాల్లో క్రీడాపోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారిని ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నారు. జిల్లా గిరిజన క్రీడల అధికారి బండ జీవరత్నం మాట్లాడుతూ ఈ నెల 18న హైదరాబాద్ బోయినపల్లిలోని వాటర్ స్పోర్ట్స్ అకాడమీ పాఠశాల ఎంపిక పోటీల్లోనూ విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి మడావి శంకర్, రంగు సత్యానారాయణ, డీఎస్వో ఆసిఫాబాద్ బీ మీనారెడ్డి, కోచ్ విద్యాసాగర్, ఏటీడీవో చిరంజీవి, హెచ్‌డబ్ల్యూవో మల్లారెడ్డి, పీఈటీలు, పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐ, ఎస్ఐకి సన్మానం


సీఐ, ఎస్ఐలను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మందమర్రి, మార్చి 6: ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌ను బుధవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, పట్టణ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు ఎండీ అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, వో రాజశేఖర్, బర్ల సదానందం, బండారు సూరిబాబు, సీపెల్లి రాజలింగు, మద్ది శంకర్, బోరిగం వెంకటేశ్, మేడిపల్లి మల్లేశ్, తోట సురేందర్, పల్లె నర్సింగ్, కనకం రవీందర్, ఎండీ ముస్తఫా, సీపెల్లి సాగర్, కొల్లూరి రతన్, దాసరి నవీన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ఐసీడీఎస్ అధికారులు, ప్రజాప్రతిధులు


తాండూర్: వేడుకల్లో పాల్గొన్న సూపర్‌వైజర్ మమత, అంగన్‌వాడీలు


బెల్లంపల్లి : మాట్లాడుతున్న సీడీపీవో ఉమాదేవి

తాండూర్, మార్చి 6 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మమత అన్నారు. ఐసీడీఎస్ బెల్లంపల్లి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మాదారం సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు కిష్టంపేట రైతు వేదికలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మహిళల హక్కులు, రక్షణ చట్టాలు, లింగ వివక్షత నిర్మూలన, గృహహింస, వరకట్న నిషేధం, మహిళా సాధికారతపై సూపర్‌వైజర్ అంగన్‌వాడీ టీచర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాదారం సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులున్నారు.

దేవాపూర్‌లో..

కాసిపేట, మార్చి 6 : కాసిపేట మండలంలోని దేవాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పిల్లల ఆటా, పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రొడ్డ లక్ష్మి, ఎంపీటీసీ పద్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, పోషన్ అభియాన్ బీసీ సూజాత, ఏఎన్ఎంలు, ఐకేపీ సీసీలు, ఆశ కార్యకర్తలు, మహిళా సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో..

బెల్లంపల్లి, మార్చి 6 :మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, సీడీపీవో మాస ఉమాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీఎస్ఐ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, కౌన్సిలర్లు సరిత, సంగీత, మాజీ సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులున్నారు.

మంచిర్యాలలో..

మంచిర్యాల అర్బన్, మార్చి 6 : మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నల్ల లక్ష్మయ్య, కోటయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం హమాలీవాడ శిరిడీ సాయిబాబా భక్తాంజనేయ ఆలయ సమీపంలో మహిళలకు ఏర్పాటు చేసిన ఆటల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్, కౌన్సిలర్ నల్ల శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెంట రజిత, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు హేమలత, నాయకులు పానుగంటి శ్రీనివాస్, ఉష్కమల్ల శంకర్, తోట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, మార్చి 6 : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11.30 గంటలకు మహిళా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో దేవేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్


మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, మార్చి 6 : తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. బుధవారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రాహుల్, డీపీవో వెంకటేశ్వర్‌రావు, మిషన్ భగీరథ ఈఈ వెంకటేశ్‌తో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 7 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి బోర్‌వెల్‌లు, పంపుసెట్లు,లీకేజీ పైపులైన్‌లు, వాటర్ ట్యాంకుల వద్ద మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

వివిధ రకాల భూ సమస్యలపై ధరణి పోర్టల్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో తహసీల్దార్‌లతో సమావేశం నిర్వహించారు. టీఎం 33లో నమోదైన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, మిస్సింగ్ సర్వే నంబర్లు పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

కోటపల్లి, మార్చి 6 : కోటపల్లి మండలంలోని పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. పాఠశాల హెచ్ఎం గుండేటి యేగేశ్వర్ శిష్యులైన ఎదునూరి వంశీ, నల్ల నాగేంద్రప్రసాద్ విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

11 నుంచి సదరం శిబిరాలు

మంచిర్యాల అర్బన్, మార్చి 6 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఈ నెల 11వ తేదీ నుంచి సదరం శిబిరాలు నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం సర్టిఫికెట్ కాలపరిమితి ముగిసిన వారు పునఃరుద్ధరణకు, సర్టిఫికెట్ పొం దేందుకు మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత తేదీల్లో హాజరు కావాలన్నారు. ఈ నెల 11న మూగ, చెవు డు దివ్యాంగులు 50 మంది, శారీరక దివ్యాంగులు (ఆర్థో) 50 మందికి, ఈ నెల 20న మూగ, చెవుడు దివ్యాంగు లు 50 మంది, శారీరక దివ్యాంగు లు (ఆర్థో) 50 మందికి పరీక్షలు ని ర్వహించనున్నట్లు తెలిపారు. నేటి నుంచి స్లాట్ ఓపెన్ చేయనున్నట్లు తెలిపారు.

ఎన్నికల షెడ్యూల్ విడుదల

కన్నెపల్లి, మార్చి 6 : గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను బుధవారం టేకులపల్లి పంచాయతీ కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవికిశోర్, ఎన్నికల అధికారి బీరయ్య విడుదల చేశారు. ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 13న నామినేషన్ల పరిశీలన, 14న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. ఈ నెల 19న టేకులపల్లి జీపీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటుందని తెలిపారు.

జిల్లాకు కొండా లక్ష్మణ్ పేరు పెట్టాలని వినతి

మంచిర్యాల అర్బన్, మార్చి 6 : మంచిర్యాల జిల్లాకు పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని బుధ వారం కలెక్టరేట్ ఏవో రాజేశ్వర్‌కి జాతీయ బీసీ హ క్కుల పోరాట సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు. లక్ష్మణ్ బాపూజీ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశారని, రాష్ట్ర సాధన కోసం జైలుకు వెళ్లిన నాయకుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి బోరె యాదగిరి, పట్టణ అధ్యక్షుడు బోడంకి మహేశ్, వేముల కిరణ్, గగ్గూరి రాజన్న, అంకం సతీశ్, గుమ్మల నాగరాజ్ తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

సింగరేణి

శ్రీరాంపూర్‌లో రక్తదానంపై అవగాహన

శ్రీరాంపూర్, మార్చి 6 : శ్రీరాంపూర్ ఎంవీటీసీలో బుధవారం మంచిర్యాల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కారుణ్య ఉద్యోగాలు పొంది శిక్షణ పొందుతున్న యువకులకు రక్తదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంవీటీసీ మేనేజర్ రామారావు ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి పాల్గొని యువ కార్మికులకు రక్తదానంపై అవగాహన కల్పించారు. జిల్లాలో 800 మంది తలసేమియా సికిల్‌సెల్ వ్యాధుగ్రస్తులున్నారని, కిడ్నీమార్పిడి, డయాలసిస్ రోగులు, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడ్డవారికి రక్తం అత్యవసరమని తెలిపారు. 12.5 శాతం కన్నా ఎక్కువ రక్తం ఉన్న వారందరూ రక్తదానం చేయవచ్చన్నారు. ఈ నెల 9న శనివారం శ్రీరాంపూర్ ఆర్కే 8 డిస్పెన్సరీలో నిర్వహించే శిబిరంలో రక్తదానం చేసేందుకు కార్మికులు, యవకులు, ప్రజలు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, రంజిత్ పాల్గొన్నారు.

ఆర్కే 5బీ మెయిన్ ఇంక్లైన్ సెక్షన్ దారి మూసివేత

ఆర్కే 5బీ గని మెయిన్ ఇంక్లైన్ దారిని మూసి వేస్తున్న అధికారులు

శ్రీరాంపూర్, మార్చి 6 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 5బీ సెక్షన్ గని మెయిన్ ఇంక్లైన్ మార్గాన్ని బుధవారం గని ఏజెంట్ ఏ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు చేసి మూసి వేశారు. గనిపై మైసమ్మ ఆలయంలో వేద పండుతులతో ప్రత్యేక పూజలు చేసి శాంతి యజ్ఞం నిర్వహించారు. అనంతరం ఎస్‌వోటూ జీఎం పురుషోత్తంరెడ్డి, ఏజెంట్ ఏ వెంకటేశ్వర్‌రెడ్డి, మేనేజర్ అబ్దుల్ ఖాదర్ ఆర్కే 5బీ గని మెయిన్ ఇంక్లైన్ మార్గానిక్యాలు సాధించడంలో ఆర్కే 5బీ సెక్షన్ ఎంతో కీలకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో గని సేఫ్టీ ఆఫీసర్ శివయ్య, సీనియర్ పీవో రణదీప్‌గౌడ్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి నర్సింగారావు, నాయకులు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ ఆన్‌లైన్ చేయడంపై శిక్షణ

శ్రీరాంపూర్, మార్చి 6 : శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్‌లో బుధవారం కార్మికుల, అధికారుల సీఎంపీఎఫ్ ఆన్‌లైన్‌లో పొందపరచడంపై అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. సీఎంపీఎఫ్ కమిషనర్ శ్రీహరి పచౌరి పాల్గొని అధికారులకు సీఎంపీఎఫ్ క్లెయిమ్ రికార్డు(ఆన్‌లైన్‌లో) నమోదు చేయడంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్, ఎస్వోటూ జీఎం పురుషోత్తంరెడ్డి, డీవైజీఎం అరవిందరావు, బెల్లంపల్లి, రామగుండం రీజియన్ల ఏటీబీ సెల్ ఇన్‌చార్జిలు, వెల్ఫేర్ అధికారులు, ఫైనాన్స్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ సివిల్ విభాగం పిట్ కమిటీ

శ్రీరాంపూర్, మార్చి 6 : శ్రీరాంపూర్ ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ ఏఐటీయూసీ పిట్ కమిటీని బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొమురయ్య నియమించారు. పిట్ కార్యదర్శిగా ఎస్ నాగేశ్వర్‌రావు, సహాయ కార్యదర్శి టీ మల్లేశ్, ఎం సదానందం, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జీ సందీప్, ఎల్ఏ ఖాన్, రాజేశ్‌బాబు, నర్సింగారావు, రాంబాబు, అశోక్, ఎం సందీప్, ఎం రాజేందర్, సంపత్, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నూకల రాజయ్య, గంగారాం, రాంబాబు, కోశాధికారిగా లచ్చయ్యను నియమించారు. ఈ మేరకు నూతన పిట్ కమిటీ సభ్యులను సివిల్ డీవైజీఎం ఆనంద్‌కుమార్‌కు పరిచయం చేశారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు.

మంచిర్యాల డీసీపీని కలిసిన జీఎం

మందమర్రి, మార్చి 6: సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ బుధవారం నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి ప్రాంతంలో శాంతి భద్రతల పై చర్చించారు.

ఉద్యోగినులకు ఆటల పోటీలు

శ్రీరాంపూర్, మార్చి 6 : ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం సాయంత్రం శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ ఉద్యోగినులు, మహిళలకు బాంబ్ బ్లాస్ట్, మ్యూజికల్ చైర్, బాల్ ఇన్‌బాస్కెట్, టగ్ ఆఫ్ వార్, త్రోబాల్ పోటీలు నిర్వహించారు. వీటిని డీవైజీఎం అరవిందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో కాంతారావు, రాజు, సునిల్, సంతాన ఎస్టేట్ ఆఫీసర్ వరలక్ష్మి, లా ఆఫీసర్ ప్రబందిత, అధికారులు పద్మ, శేషకుమార్, డాక్టర్ మనీషా పాల్గొన్నారు.

మోడీ చెప్పేవన్నీ అబద్ధాలే..


నియామక పత్రాలు అందజేస్తున్న రామ్మూర్తి

మంచిర్యాల అర్బన్, మార్చి 6 : మోడీ చెప్పేటివన్నీ అబద్ధాలేనని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. మనువాదాన్ని మళ్లీ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని, దీనికి మందకృష్ణ మాదిగను పావులాగా వాడుకుంటున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని ప్రగల్భాలు పలుకుతున్న బీజేపీ వినాశానికి నాంది పలికినట్లేనన్నారు. అనంతరం జంబో కమిటీని వేశా రు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కనకం రవీందర్, కార్యదర్శిగా గద్దెల తి రుపతి, దేవరపల్లి మధుబాబు, జిల్లా ఉపాధ్యక్షుడిగా జంజర్ల రవి, రాజు, ప్రచార కార్యదర్శిగా దమ్మాల నర్సయ్య, కార్యదర్శిగా మం గరాజు అశ్విన్‌కు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు ముత్యమాల పుల్లయ్య, రాష్ట్ర ఉపా ధ్యక్షుడు సోగాల కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి సుద్దాల వెంకట య్య, రాంబాబు, కృష్ణంరాజు, దమ్మాల నరేశ్, సంతోష్, పురంధర్, సాగర్, ప్రకాశ్, మనోజ్, దుర్బల్, సుధాకర్ తదితరులున్నారు.

హత్యాయత్నం కేసులో నాలుగేండ్ల జైలు

మంచిర్యాల ఏసీసీ, మార్చి 6: హత్యాయత్నం చేసిన కేసులో మహ్మద్ చాంద్ పాషా అనే వ్యక్తికి నాలుగేండ్ల సాధారణ జైలు శిక్షను ఖరారు చేస్తూ బుధవారం మంచిర్యాల అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి అర్పితా రెడ్డి తీర్పు ఇచ్చినట్లు పట్టణ సీఐ రవీంధర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని సున్నం బట్టివాడలో మార్త నారాయణ కుమారుడు మార్త సదిరాజు ఇల్లు నిర్మిస్తుండగా ఎదురుగా ఉండే మహ్మద్ చాంద్ పాషా గొడవకు దిగాడు. ఈ క్రమంలో జూలై 25, 2023 సంవత్సరంలో సదిరాజు మెడపై, భుజంపై మహ్మద్ చాంద్ పాషా పొడిచాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ రాజేందర్ కేసు నమోదు చేశారు. సాక్షులను విచారించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో మహ్మద్ చాంద్ పాషాకు నాలుగు సంవత్సరాల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.100 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.